కర్నూలు | నంద్యాల
వార్త
26 ఆగస్టు , 2024 సోమవారం పేజీలు 4

## జిల్లాలో ఎక్కడా మట్కా గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగ కూడదు

**విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి ఉంచాలి : జిల్లా ఎస్పీ**

**నంద్యాల, ఆగష్టు 25, ప్రభాతవార్త:** పోలీసు వృత్తిపట్ల నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందాలని జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీగా భాధ్యతలు చేపట్టిన అనంతరం తొలి నేర సమీక్షా సమావేశం ఆదివారం జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆఆయన మాట్లాడుతు ప్రజల మధ్య ఉంటూ ప్రభావపంతంగా విధులు నిర్వర్తించే విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో వచ్చే ఫిర్యాదులను అత్యధిక ప్రాధాన్యతతో నిర్ణీత సమయంలో పరిష్కారించాలని ఆదేశించారు. జిల్లా ఎక్కడ మట్కా క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక



కార్యకలాపాలు జరగకూడదని ఇందులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. క్రమశిక్షణకు మారుపేరైన పోలీసు శాఖలో అందరు జవాబుదారిగా ఉంటు చట్ట పరిధిలో విధులు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కారించాలని, పోలీసు స్టేషన్ల వారిగా గ్రేవ్ పెండింగ్ కేసులు వాటి రౌడీ షీటర్స్ యొక్క పాత్ర, అనుమానిత మరణాలు, మిస్సింగ్ కేసులు స్థితిగతులు నమోదు అయిన కేసుల్లో నిందుతుల అరెస్టు కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై సంభంధిత పోలీసు అధికారులతో ఆరా తీశారు. రౌడీ షీటర్ నేర చరిత్ర గల వారిపై నిఘా ఉంచి వారి కదలికలపై నిరంతరం పోలీసు అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళల ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించి వారికి సకాలంలో న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కువగా నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించి సిసి కెమరాలు ఏర్పాటు చేయాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషెల్ బ్రాంచ్ డిఎస్పీ సంతోష్, నంద్యాల డిఎస్పీ యుగంధర్‌బాబు, సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్లు, సబ్ ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

### శ్రీశైలం నియోజకవర్గ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి

# మర్యాద పూర్వకంగా అభినందనలు

**సిఐ, ఎస్ఐలు శాంతి భద్రతాలపై పర్యవేక్షణ చేయండి**

**ఆత్మకూరు, ఆగష్టు25, ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖలో జరుగుతున్న సాదారణ బదిలీలలో భాగంగా శ్రీశైలం నియోజకవర్గంలో నూతనంగా బాద్యతలు చేపట్టిన ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్ రెడ్డి, సిఐ శ్రీనివాసరెడ్డి, బండిఆత్మకూరు ఎస్ఐ జగన్‌మోహన్, వెలుగోడు ఎస్ఐ రామోహన్‌రెడ్డిలు ఆదివారం టిడిపి పార్టీ కార్యాలయంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని మార్యద పూర్వకంగా శాలువలు, పూలపుష్పాలతో అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గంలో సిఐలు, ఎస్ఐల పర్యవేక్షణలో శాంతి భద్రతాలకు విఘాతం కలగకుండా పోలీసుశాఖలో ముందుకు వెళ్లాలని ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని పోలీసులకు భరోసా కల్పించారు.



# నల్లమలలో పెద్దపులి సంతతిపై.. నిశబ్దం..!?

- మూడు నెలల పాటు అడవిలోకి అనుమతులు నిషేదం
- దేశంలోనే పెద్దపులుల సంరక్షణ నిలయంగా ఆత్మకూరు
- ఎన్‌టిసిఎ పెద్దపులుల సంతతి, సంరక్షణపై ప్రత్యేక చొరవ
- నల్లమలలో వివిధ ప్రమాదాలలో పెద్దపులులు ఎందుకు మృత్యుఘోష పడుతున్నాయి
- నల్లమలలో పెద్దపులి సంతతిపై ప్రత్యేక కథనం..

• వివరాలు 2లో



**ఆత్మకూరు ప్రభాతవార్త:**



**నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వు పారెస్టు పరిధిలో నల్లమల అడవులో పెద్దపులుల సంరక్షణ పులుల సంతతి పెరుగుతుందా లేక వాటిని మనుగడ ఏవిదంగా ఉంది. అవి ఏకాలంలో సంతతి పెంచుకుంటాయి వాటి కళాయిక ఎప్పటి నుంచి ఎప్పటిదాక జరుగుతుందనే విషయాలపై పాఠకులకు ప్రత్యేక కథనం అందించనుంది..**

ఈనెల ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా పులుల సంతతి పై అటవీశాఖ అధికారులు దేశ వ్యాప్తంగా వారోత్సవాలను నిర్వహించారు. ఇందులో భాగంగా దేశంలోనే పెద్దపులుల అభయారన్యంగా ప్రసిద్దిగాంచిన నల్లమల అడవిలో పులుల సంతతి వాటి కలయికపై మూడు నెలల పాటు జనసంచారం లేకుండా అటవీశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోని పెద్దపులులకు నిశబ్దం ఉండే విదంగా సంరక్షణ కొనసాగిస్తు న్నారు. కొన్ని పెద్దపులుల వయస్సు మీద పడడంతో ఒకవైపు ఆనారోగ్యంతో మృత్యువాత పడుతున్నప్పటికి మరోవైపు వాటి సంతతి పెంచే విదంగా అటవీశాఖ అధికారులు అన్ని చర్యలు చేపడుతు న్నారు. ఈ నేపధ్యంలోనే నల్లమల పెద్దపులుల అభయారణ్యంలోని శ్రీశైలం, నాగార్జునసాగర్, టైగర్ రిజర్వు పరిధిలో దాదాపుగా 60కిపైగా పెద్దపులులు, కూన పిల్లలు ఉన్నట్లు అటవీశాఖ అధికారులు గణంకాలు తెలుపుతున్నాయి. ప్రపంచ పెద్దపులుల దినోత్సవం రోజు దేశ ప్రధాని నరేంద్రమోది పెద్దపులుల యొక్క గణంకాలను వివరిస్తారు. నల్లమల అటవీ ప్రాంతంలోని ఆత్మకూరు వన్యప్రాని డివిజన్ దాదాపుగా 70కిపైగా..మగపులి, ఆడపులి ఏ కాలంలో వాటి సంతతిని పెంచుకుంటాయి...

### శ్రీ మద్దిలేటిలక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్న జిల్లా జడ్జి



**బేతంచెర్ల, ఆగష్టు25, ప్రభాతవార్త:**
ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామిని ఉమ్మడి కర్నూలు జిల్లా న్యాయమూర్తి కబర్డీ ఆదివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ఈవో, ఉపకమిషనర్ రామాంజనేయులు, వేదపండితులు, ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు స్వామి వారి ఆశీర్వచనాలను అందజేయడం జరిగింది. తీర్థప్రసాదాలను, శేషవస్త్రాలు, స్వామివారి జ్ఞాపికలను ఈవో రామాంజనేయులు అందజేశారు. ఆయనతోపాటు డోన్ కోర్టు న్యాయమూర్తి స్వామివారిని దర్శించుకున్నారు.



## ఆనందమయ తత్వం... శ్రీకృష్ణతత్వం..!

- కృష్ణం వందే జగద్గురుమ్..
- చిన్నికృష్ణుని పాదాలు, చిన్నారి వేషాలకు సిద్ధం..
- నేడు శ్రీకృష్ణ జన్మాష్టమి..



""చేతవెన్న ముద్ద చెంగల్వ పూదండ..
బంగారు మొలతాడు పట్టుదట్టీ..
సందీయ తావీదులు సరిముప్వ గజ్జెలు..
చిన్ని కృష్ణ నిన్ను చేరి కొలుతు""..

**"ద్వాపర యుగంలో శ్రీకృష్ణుని లీలలు అన్నీ ఇన్నీ కావు. పుట్టింది దేవకీ, వసుదేవులకైతే పెరిగింది మాత్రం గోకులనా.. బాలకునిగానే రాక్షసులను సంహరించిన చరిత్ర శ్రీకృష్ణునికి ఉంది.. వీరత్వంతో పాటు చిలిపితనంలోనూ శ్రీకృష్ణునికి సరిలేరు ఎవ్వరు.. వెన్న దొంగలించినా..యువతుల చీర కొంగులను కాజేసినా.. ఇలా కన్నయ్య జీవితంలో ఎన్నో వింతలు.. విశేశాలు ఉన్నాయి.. అవన్నీ లోక కళ్యాణం కోసమేనని అందరికి తెలిసిందే.. శ్రీమన్నారాయణుని పది అవతారాల్లో శ్రీకృష్ణ అవతారం తొమ్మి దవదిగా పురాణాలు చెబుతున్నాయి.. అసురులు విజృంభి స్తున్నప్పుడు తాను జన్మిస్తానని శ్రీమన్నారాయణుని వాక్కుకుశ్రీకృష్ణ అవతారమే ఒక ఉదాహరణగా పేర్కొనవచ్చు"..**

**కోసిగి, ఆగష్టు 25, ప్రభాతవార్త** 'శ్రీకృష్ణుడు..అనే పేరు వినిపించ గానే చిలిపితనం..ధీరోదాత్తత, రాజకీయ చతురత, ధర్మకర్తవ్య నిరతి గుర్తుకు వస్తాయి.. ఇంతటి విభిన్నమైనజీవన గమనం గల పాత్ర పురాణాలలో మరేది కనిపించదంటారు పెద్దలు.. అష్టమి నాడు కష్టాల మధ్య పుట్టి చిన్న గ్రామంలో పెరిగి.. మహాయుద్ధం కురుక్షేత్రంలో ప్రధాన పాత్ర పోషించారు. శ్రీకృష్ణుని జన్మదినం దేశమంతటా నేడు నిర్వహించ నున్నారు'.. మన దేశం సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం..ఇక్కడ పురాణాలు, ఇతిహాసాలుకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ముఖ్యంగా మహాభారతం..అంతకు మించి అందులోని భగవద్గీతను ఎంతో పవిత్రంగా ఆరాధిస్తారు. ఆయన భారత, భాగవతాలు రెండింటి లోనూ ప్రధాన పాత్ర వహించారు. అందుకే దశావతరాలలో కూడా కృష్ణావతరానికి ఎంతో విశిష్టిత ఉంది.. రాముడిగా సున్నిత మనస్కుడై సచ్ఛీలత, ధర్మపాలనలతో లోకానికి ఆదర్శంగా నిలిచారు. కృష్ణునిగా రాజకీయ దురంధరునిగా, మంత్రాంగ నిపు ణునిగా, లీలామానుష వేషదారిగా నేడు మనం పాటిస్తున్న అన్ని ధర్మాలను ఆనాడే తెలియ జెప్పారు..భారత, భాగవతాలలో శ్రీకృష్ణుడు తన లీలల ద్వారా లోకానికి ధర్మాన్ని సాక్షాత్క రింపజేసారు..

**కృష్ణావతారం:** వేద వేదాంత ఆధ్యుడైన శ్రీకృష్ణుడు లీలా మానుష విగ్రహుడు, ఆయన జననం కష్టాలమయం..శ్రీకృష్ణ భగవానుడు శ్రీముఖ సంవత్సరం శ్రావణ బహుళ అష్టమి రాత్రి 12 గంటలకు రోహిణీ నక్షత్రం, వృష భలగ్నం అభిజిత్ ముహూర్తంలో జన్మించినట్లు పురాణాల ద్వారా తెలుస్తోంది.. అలాగే చరిత్ర పరి శోధనల మేరకు ప్రమోది చైత్ర శుక్ల పాడ్యమి నాడు అవతారం చాలించి నట్లు వేద పండితులు తెలుపుతున్నారు..

2లో

## అధికారం.. మాదే..!

: దౌర్జన్యం రోడ్డు తవ్వేసి కుళాయిలకు గుంతలు
: డివైడర్‌ను ధ్వంసం చేసిన టిడిపి నాయకులు
: ప్రమాదాలు జరుగుతాయని గుంతలను నిలిపివేసిన సిఐ
: రోడ్డు పక్కన అక్రమంగా బంకులు వేస్తున్న తెలుగు తమ్ముళ్లు
: అధికారం వచ్చిన మూడు నెలలకే దౌర్జనాలంటున్న ప్రజలు

**ప్యాపిలి ఆగష్టు25 ప్రభాతవార్త:**
అధికారంలో ఉంటే చాలు ఏమైనా చేయవచ్చనే ధీమాతో నాయకులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. అధికారం మాదే రోడ్డుగిడ్డు జాంతానై అన్న రీతిలో ఆర్అండ్‌బి రోడ్డును సైకిల్ నేతలు తవ్వేస్తున్నారు. బస్సులను, వాహానాలను దారి మళ్ళించి కోళాయి గుంత కోసం తవ్వేస్తున్నా నివారించే నాధుడే కరువయ్యారు. ఆర్అండ్‌బి రోడ్డును ఆక్రమించి పక్కనే దౌర్జన్యంగా బంకులను వేస్తుంటే నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కళ్ళ ముందే రోడ్డును తవ్వుతుంటే ఆర్అండ్‌బి అధికారులు ఏమి చేస్తున్నారో అర్థం కాని ఫజిల్‌గా మారింది. కుళాయి గుంతల కోసం రోడ్డును తవ్వేస్తే రహదారులు నాశనం కావడమే కాకుండ ప్రజా ధనం దురి ్వనియోగం అవుతుందన్న ద్యాస తెలుగు తమ్ముళ్లకు లేకపోవడం శోచనీయం. కుళాయి గుంతల కోసం రోడ్డును తవ్వేసిన సంఘటనపై ప్రభాతవార్త కథనం. ప్యాపిలి పట్టణ సమీపంలో పంక్షన్ హాల్ సమీపంలో ఆర్అండ్‌బి రోడ్డును కోళాయి గుంతల కోసం స్ధానిక టిడిపి నాయకులు వాహానాలను మళ్ళించి తవ్వుతున్నారని స్ధానికులు తెలిపారు. మూడు రోజుల క్రితం రోడ్డు డివైడర్‌ను కూడ ధ్వంసం చేశారని చెపుతున్నారు. కోట్లతో నిర్మించిన ఆర్అండ్‌బి రోడ్డును



కోళాయి గుంతల కోసం తవ్వడాన్ని అడ్డుకోవాల్సిన ఆర్అండ్‌బి అధికారుల అడ్రసు లేదని వాపోతున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డివైడర్‌ను పగులకోట్టి దౌర్జన్యంగా రస్తాను ఏర్పాటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. అదే విధంగా ఆర్అండ్‌బి రోడ్డు పక్కను అక్రమంగా బంకులు వేసుకోవడానికి టిడిపి నాయకులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని చిరు వ్యాపారులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పక్కన అక్రమంగా బంకులు వేసుకుని కిరాయికి ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రోడ్డు తవ్వకం వల్ల ప్రమాదాలకు దారి తీస్తుందని ప్యాపిలి సిఐ వెంకటరామిరెడ్డి కుళాయి గుంతల తవ్వకాన్ని నిలుపుదల చేయించారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే సైకిల్ నేతలు దౌర్జన్యాలకు దిగుతున్నారు. ఆదాయం వచ్చే పనుల కోసం టిడిపి నాయకులు ప్రయత్నిస్తున్నారనే విమర్శలను వినిపిస్తున్నారు. ఇప్పటికైన ఆర్అండ్‌బి అధికారులు స్పందించి రోడ్డును తవ్విన వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

## ప్రియుడి చేతిలో దారుణంగా మోసపోయిన ప్రియురాలు

- గతంలో జరిగిన పెళ్ళి విషయం దాచి మరోపెళ్ళికి సిద్ధం
- విషయం తెలియడంతో ఆగిపోయిన పెళ్ళి
- ప్రియురాలి వద్దనుండి రూ.18 లక్షలు కాజేసిన ఘనుడు
- ప్రియుడు,కుటుంబ సభ్యులపై కేసు నమోదు

**మంత్రాలయం, ఆగష్టు 25, ప్రభాతవార్త:**
సమాజంలో నిజమైన ప్రేమకు స్థానం లేకుండా పోయింది.ప్రతినిత్యం ఏదోఒకచోట అబ్బాయి చేతిలో అమ్మాయి మోసపోతూనే ఉంది.ఈ సంఘటలో ప్రియుడు ప్రియరాలిని దారుణంగా మోసం చేశాడు.తనకు జరిగిన మొదటి వివాహ విషయం దాచి తనమాయ మా మాటలతో మరో అమ్మాయిని ప్రేమించి అమ్మాయి వద్ద నుండి రూ.లక్షల కాజేశాడు.తీరా వీరిద్దరికి పెళ్ళి జరుగు తున్న సమయంలో అసలు విషయం బయట పడడంతో ప్రియుడితో పాటు వారి కుటుంబ సభ్యులపై మంత్రాల యం పోలీసులు కేసు నమోదు చేశారు. మంత్రాలయం ఎస్ఐ పరమేష్ నాయక్ తెలిపిన వివరాల మేరకు కోడుమూరు పట్టణానికి చెందిన విష్ణుప్రియకు, కర్ణాటక లోని దావణగేరి,వినాయక్‌నగర్‌కు చెందిన బసవరెడ్డి కుమారుడు జనార్ధన్‌కు గతకొద్ది సంవత ్సరాల క్రితం కోచింగ్ సెంటర్‌లో పరిచయం ఏర్పడింది.ఈ పరిచయం కాస్త ప్రేమగా మారింది.అప్పటినుండి వీరు ప్రేమించు కుంటున్నారు.ఈసమయంలోనే జనార్ధన్ విష్ణుప్రియ వద్ద నుండి తన అవసరాలకు సుమారు రూ.18 లక్షలు ఆన్‌లైన్‌లో తనఖతాకు వేసుకున్నాడు. అయితే ఇద్దరూ ప్రేమించుకున్నారని ఇద్దరికి వివాహం జరిపించాలని పెద్దలు నిశ్చయించారు.ఇందుకు మంత్రాల యంలోని భూరమణ కళ్యాణ మండపంలో వివాహం జరిపించేం దుకు సిద్దమయ్యారు.వివాహం జరుగుతున్న సమయంలో జనార్ధన్‌కు ఇప్పటికే వివాహమై విడాకులు తీసుకున్న విషయం తెలిసింది.అంతే పెళ్ళిపీటలపైనే పెళ్ళి ఆగి పోయింది. విష్ణుప్రియ కుటుంబ సభ్యులు మంత్రాలయం పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేసిన మంత్రాలయం పోలీసులు జనార్ధన్‌కు అప్పటికే వివాహం జరిగి విడాకులు తీసుకున్న విషయం విచారణలో తేలింది. విష్ణుప్రియ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జనార్ధన్,తండ్రి బసవ రెడ్డి, తల్లి నింగమ్మ, బసవరెడ్డి కుమార్తెలైన సౌమ్య, శిల్పలపై చీటింగ్ కేసు నమోదు చేశారు.ఇప్పటికైనా యువతులు అబ్బాయిలపట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీసులు కోరుతున్నారు.

### తుంగభద్ర జలాశయానికి తగ్గుతున్న ఇన్ ఫ్లో

**హాలహర్వి, ఆగష్టు25, ప్రభాతవార్త:**
ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు తాగునీరు, సాగునీరు అందించే తుంగభద్ర జలాశయానికి ఇన్ ఫ్లో తగ్గుతున్నట్లు తుంగభద్ర డ్యాం అధికారులు తెలిపారు. ఎగువ కర్ణాటక ప్రాంతాల్లోని శివమొగ్గ, హోసపేట, గదగ్‌లో వర్షాలు కురవకపోవడంతో డ్యాంకు వరదనీరు రావడంలేదని అధికారులు తెలిపారు. ఆదివారం ఇన్‌ఫ్లో 24,559 క్యూసెక్కుల నీరు వస్తుందని డ్యాం అధికారులు తెలిపారు. ఔట్ ఫ్లో 9.890 క్యూసెక్కుల నీరు వివిధ కాలువలకు విడుదల చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. ప్రస్తుతం డ్యాంలో 86.23 టీఎంసీల నీరు నిల్వ ఉందని డ్యాం అధికారులు తెలిపారు.



### కుర్చిని కాపాడుకునెందుకు నేతల చుట్టు అధికారుల ప్రదక్షణ?

**: నంద్యాల మున్సుపాల్టిలో టెక్షన్ టెక్షన్**




**నంద్యాల, అగష్టు 25, ప్రభాతవార్తప్రతినిది**
రాష్ట్రంలో నూతన ంగా ఏర్పాటు అయిన కూటిమి ప్రభుత్వం గతంలో వైసిపి అనుకూలంగా పని చేసిన అలాగే 5సంవత్సరాలు పూర్తి అయిన వారికి బదలీ చేసేందుకు సిద్దం కాగా నంద్యాల మున్సు పాల్టిలో కుర్చినీ కాపాడుకునెందుకు కొందరు అధికారులు అధికార పార్టి నాయకులు చుట్టు ప్రదక్షణలు చేస్తున్నట్లు సమాచారము అందులో ఇద్దరికి మాత్రము వారి అభమ హస్తంలబించినట్టు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు ముగిసిన అనంతరము అదికారులు బదిలీలు చేపట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే ఐఎఎస్ ఐపియస్ రెవన్యు పోలీసు అదాకారులను బదిలీ చేసింది. ఈ నేపద్యంలో 12శాఖలో బదిలీలకు ప్రభుత్వం అమోదము తెలిపింది. ఈ కోవలోనే నంద్యాల మున్సు పాల్టిలో ఉన్న కొందరు అధికారుల్లో టెక్షన్ టెక్షన మొదలు అయింది. 5 సంవత్సరాలు పూర్తియిన వారు కొందరు ఎన్నికల్లో వచ్చిన వారు కొందరు విదులు నిర్వహిస్తున్నారు. ఎక్కడైనా వెళ్లడానికి సిద్దంగా కొందరు ఉండగా తమకు నచ్చిన ప్రదేశాలకు వెళ్లాలని కొందరు మరికొందరు రాజకీయ నాయకులు మద్య దళారులను ఆశ్రియించి ఇక్కడే ఉండేందుకు పావులు కదుపుతున్నారు. స్థానిక నేతలకు మున్సుపాల్టిలో పని చేస్తున్న ఇద్దరికి అభయ హస్తం ఇచ్చినట్లు సమాచారము మరొక వైపు నేతలు మాత్రం బదలీలపై జోక్యము చేసుకోవడము లేదని ప్రభుత్వం ఎవరిని నియమించిన ఒకే అన్నట్టు సమాచారము.నంద్యాల జిల్లా కావడముతో కూటమి ప్రభుత్వం అదికారములోకి రావడముతో రెండూ మూడు నెలల్లో అబివృద్ది గాడిన పడుతుందిని తెలుస్తోంది. ఇటీవల ఉమ్మడి జిల్లాలైన కర్నూలు నంద్యాలకుకేంద్ర ప్రభుత్వంఈ జిల్లాల అ బివృద్దికి 250కోట్లు మంజూరు చేసింది. ఉమ్మడి జిల్లాల్లో ముగ్గురు మంత్రులు ఉండటముతో నిదులు దండిగా సాదిస్తారనే..

2లో

### శ్రీశైలం రాకపోకల్లో వాహనాలు ముమ్మర తనిఖీలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగష్టు25, ప్రభాతవార్త**
శ్రీశైలం-సుండిపెంట నడుమ రాకపోకల్లో వాహనాల తనిఖీలను శ్రీశైలం సర్కిల్ ఇన్స్‌పేక్టర్ ప్రసాదరావు తన సిబ్బందితో కలసి ముమ్మర తనిఖీలను చేప్పట్టారు. ఈక్రమంలోనే ఆదివారంనాడు ముఖధ్వారం వద్ద శ్రీశైలం పోలీసులు వాహనాలను తనీఖీలు చేస్తు రికార్డులు లేని వాహనాలకు జరిమాన విధించారు.అదే విధంగా దేవదాయ దర్మదాయ చట్టంను ఎవరైన ఉల్లఘించి మధ్యం,మాంసం తీసుకుపోకుండా కట్టడి చేసేందుకు వాహనాలను తనీఖీలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీశైలం ఏ.ఎస్.ఐ గురవయ్య, రఘనాథ్,బాలకృష్ణ, మహేష్, శివమహేంద్ర రెడ్డి, నానునాయక్‌లు పాల్గోన్నారు.



# నల్లమలలో పెద్దపులి సంతతిపై నిశబ్దం..!?

(మొదటి పేజీ తరువాయి ) :

వర్షాకాలం ప్రారంభమైన జూలై నెల నుంచి సెప్టెంబర్ చివరి వరకు పెద్దపులుల సంతతి నల్లమలలో కలయిక జరుపుకుంటాయని అటవీశాక అధికారులు ముందస్తుగానే జనసంచారం లేకుండా పులి సంరక్షణ కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ఈ మూడు నెలల పాటు చలి, వేడిగా ఉన్న ప్రదేశంలో ఒక ఆడ పులి, మగ పులి కలసి వాటి కలయికను కలుపుకోవడం జరుగుతుంది. ఇది అరుదైన ప్రదేశాలలో విటిని సంబోదించుకుంటాయి. ఒక ఆడపులి గర్బం దాల్చిందంటే దాదాపు 2నుంచి 4 పులుల వరకు జన్మనిస్తుంది. పెద్దపులి సంరక్షణపై అటవీశాఖ అధికారులు ఎక్కడే కూడా నిర్లక్ష్యం చేయకుండా వాటి యొక్క ఉనికిని గుర్తించే విదంగా విధులు నిర్వహిస్తారు. జన్మనిచ్చిన కూనపిల్లల సంరక్షణ చేసే కాల పరిమితి ఈ ఆడపులి దాని జీవిత కాలం 20సంవత్సరాలకు పైగా జీవిస్తుంది. ఇది కేవలం 1నుంచి 3సార్లు మాత్రమే తమ పిల్లలకు జన్మనిస్తుంది. ఒకసారి మగపులి, ఆడపులితో కలయిక జరిగిందంటే అది మళ్లీ ఆ మగ పులి వైపు తిరిగి చూడదని అటవీశాఖలో ఎంతో మంది అధికారులు చర్చించుకోవడం విశేషం. వీటి యొక్క కలయిక 6 సంవత్సరాల నుంచి 8 సంవత్సరాల వరకు ఉంటుంది. వీటియెక్క కలయిక ప్రదేశం వేడి, చల్లగా ఉండేచోట ఈ ప్రదేశాలను ముందస్తుగానే పసిగడతాయి. ఎన్‌టిసిపి అధికారులు పెద్దపులుల సంతతి ప్రతి సంవత్సరం జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో అంచనాలు వేసుకుంటారు. ప్రతి సంవత్సరం పెద్దపులుల సంరక్షణ కోసం లక్షల నిధులు... నల్లమల అటవీ ప్రాంతంలో ప్రతి సంవత్సరం పెద్దపులుల సంరక్షణ చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల నిధులను కేటాయింపు చేయడం జరుగుతుంది. ఈనేపథ్యంలోనే అడవిలో ఉండే పెద్దపులుల జనసంచారంలోకి రాకుండా వాటికి కావాల్సిన ఆహారం, నీటి వసతులు కల్పించే విదంగా అటవీశాక అధికారులు ప్రత్యేకంగా నీటి ట్యాంకర్ల ద్వారా వేసవికాలంలో వన్యప్రానుల దాహార్తీనీ తీర్చేందుకు దృష్టిసారిస్తారు. కేవలం పెద్దపులుల సంతతి కోసం అటవీశాఖ ఉన్నతాధికారులు అత్యదికంగా వీటిపైనే విధి నిర్వహణ కొనసాగుస్తునే ఉంటారు. జాతీయ జంతువుగా గుర్తింపు పొందిన పెద్దపులి నల్లమల అడవికే రారాజుగా ఉంటూ ప్రతి సంవత్సరం ఎదో ఒక చోట పెద్దపులులను మృతు వ్యఘోష వెంటాడుతునే ఉంది. ఒకవైపు రోడ్డు ప్రమాదాలతో మరోవైపు ఆనారోగ్యాలతో అడవిలోనే పెద్దపులులు మృతి చెందిన సంఘనటలు ఎన్నో ఉన్నాయి. పెద్దపులుల సంరక్షణ చేయాల్సిన అధికారులు వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని చెప్పవచ్చు. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటి సంరక్షణ కోసం లక్షలు రూపాయాల నిధులు కేటాయించి ఖర్చు చేస్తారు. గత కొంత కాలం నుంచి ఆత్మకూరు వన్యప్రాని డివిజన్‌లో మృతి చెందిన ప్రదేశాలు గత సంవత్సరంలో ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంకు వెళ్లే రహదారిలో పెద్దపులి రోడ్డు అడ్డుగా వెళ్తూన్న విషయాని గమనించగా రోడ్డు ప్రమాదంలో ఓ పులి మృతి చెందింది. ఆత్మకూరు అటవీ డివిజన్‌లో గత సంవత్సరంలో ఉచ్చులో పడి ఓ పెద్దపులి మృతిచెందిన సంఘటన ఎన్నో ఉనా న్నయి. రోడ్డు ప్రమాదాలతో పాటు ఎన్నో పెద్దపులుల మృత్యుఘోష వినిపిస్తున్నప్పటికి నల్లమలలో వాటి సంతతిని పెంచే విదంగా ఎన్‌టిసిపి బృందం నల్లమలలో పెద్దపులులపై ప్రత్యేక బృందాలుగా తిరిగి వాటి ఆవాసాలు సంతతి, గణంకాలు తెలిపే విదంగా ప్రతి సంవత్సరం టైగర్ సెనె స్సు ప్రారంభించనున్నారు.

## కుర్చిని కాపాడుకునెందుకు నేతల చుట్టు అదికారుల ప్రదక్షణ?

(మొదటి పేజీ తరువాయి ) :

అదికారుల అంచనాలు. ప్రభుత్వం అబివృద్ధికి నిదులు మంజూరు చేస్తే ఎంతో కొంత లాభం ఉంటుందని బావిస్తున్న కొందరు అదికారులు ఇక్కడే ఉండేందుకు పావలు కదుపుతున్నారు. పనులు పూర్తి అయితే వెంటనే కాంట్రాక్టర్లకు బిల్లులు అలశ్యం చేయకుండా ఇస్తామని చెప్పడముతో కొందరు అదికారులు ఉన్న చోటనే ఉండాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. నంద్యాల మున్సపాల్టిలో మున్సపాల్టి కమీషనరు. ఇంజనీరింగు, డిప్యుటి ఇంజనీరు టౌన్ ప్లానింగ్ రెవన్యు వాటర్ వర్సు విబాగాలు కీలకము వీరిలో కొందరికి 5సంవత్సరాలు పూర్తి అయింది. మరి కొందరు ఇతర ప్రాంతాలకు వెళ్లాలని అశపడుతున్నారు. మంత్రికి సన్నిహితులైన నేతలు దళారుల వద్ద తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారము ఇప్పటికే నంద్యాల మున్సపల్ కమీషనరు రేసులో ఏడు మంది ఉన్నట్టు సమాచారము ప్రస్తుతము ఉన్న కమీషనరు ఉంటారా? కొత్తవారు వస్తారో అని ఎదురుచూస్తున్నారు. టౌన్ ప్లానింగ్ లో అసిస్టెంట్ సిటీ ప్లానర్ పోస్టుకు నలుగురు పోటీలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ శాఖలో అదాయం అదికముగా ఉండటముతో పోస్టు ఇస్తే చాలు దేనికైనా సిద్దం అన్నట్టు సమాచారము ఇంజనీరు వాటరు వర్కులో పని చేస్తున్న అదికారులు మాత్రం ప్రభుత్వం నిర్ణయం మేరకు ఎక్కడ బదలీ చేసినా ఒక్కటే అంటున్నారు. మరో వైపు టౌన్ ప్లానింగ్ తర్వాత అదాయం ఉన్న విబాగాల్లో మున్సపల రెవెన్యు సెక్షన్ ఒకటి మున్సపల్ రెవెను అదికారా పోస్టుకు సైతము బారులు తీరినట్లు సమాచారము. ఇతర ప్రాంతాలకు చెందిన మంత్రులు ఎమ్మెయల్ఎలకు కొందరు అశ్రయించినట్లు తెలుస్తోంది. రెవెన్యు విబాగాల్లో కీలకం రెవెన్యు ఇస్పెక్టరు నంద్యాల మున్సపల్ రెవెన్యు సెక్షన్‌లో ఇద్దరు ఉండాల్సింది ప్రస్తుతము ఉన్న ఒక్కరూ అయిదు సంవత్సరాలు పూర్తి అయింది. అయనకు రాజకీయల అండదండలు అదికముగా ఉండటముతో బదలీ కారు మరో అదికారి రాకుండా అడ్డుపడుతున్నట్టు సమాచారము. నంద్యాల మున్సపాల్టిలో కొన్ని గ్రామాలు కలవడముతోపన్నుల వసూల్లు అంటు వైపు కన్నెత్తి చేడడంలేదనే అరెపనులు వినిపిస్తున్నాయి. రెవన్యు ఇస్పెక్టరు లు ఇద్దరు లేక పోవడముతో పన్నులు వసూల్లు చేయక ప్రభుతా వ్వనికి బారీగా గండి పడుతుంది ప్రదానంగా జగజ్జననీ నగరు రైతునగరు ప్రాంతాల్లో శరవేగము ఇల్లు దుఖాణలు అపార్ట్మెంటు వెలుస్తున్నాయి. అనుమతుల పన్నులు గాలికి వదివేస్తున్నారనే అరెపనులు వినిపిస్తున్నాయి. ఇక్కడి రాజకీయల పలుకుబడి ఉన్న అ ఇద్దరు నేతలకు ఎంత కాలంలో ఇక్కడ ఉంటారో అప్పటి వరకు మున్సపాల్టికి నష్మటు తప్పదనే వాదనలు విపిస్తున్నాయిజ

## ఆనందమయ తత్వం... శ్రీకృష్ణతత్వం..!

(మొదటి పేజీ తరువాయి ) :

**కృష్ణలీలల సందేశమిదే:** మహావిష్ణువు అవతారాల్లో శ్రీకృష్ణావతారం విశిష్టమైనది.. అందుకే కృష్ణ పరమాత్మ ఆవిర్భవించిన దివ్య తిధినే కృష్టామి వేడుకగా న్విహించుకుంటున్నారు. కృష్ణాష్టమిని జన్మాష్టమి, గోకులాష్టమి, అష్టమి రోహిణి అని కూడా పిలుస్తారు. ప్రతి విషయంలోనూ స్వార్థం, ఈర్ష్య, అసూయను విడినాడాలని, మానవజన్మను సార్థకం చేసుకోవాలని శ్రీకృష్ణుడు తన లీలల ద్వారా జ్ఞానోపదేశం చేసాడు. ఆయన చేసిన అన్ని పనుల్లోనూ అర్థం, పరమార్థం కనిపిస్తాయి.. ధర్మ పరిరక్షణలో రాగద్వేషాలకు అతీతంగా పరమాత్మడైన శ్రీకృష్ణుడు వ్యవహరించాడు. కృష్టాష్టమి నాడు కృష్ణుడిని ఆరాధిస్తే సకల పాపాలు పోతాయని ధర్మార్ధ, కామ, మోక్షప్రాప్తి కలుగుతుందని స్కంధ పురాణం చెబుతోంది..

**గోవులకు పూజార్హత కల్పించాడు:**

రాజకుమారుడైన శ్రీకృష్ణుడు గోకులం చేరి గోపాలకుడయ్యాడు, అక్కడి గోపాలురకు ప్రియ మిత్రడయ్యాడు. గోపికలకు ఇష్ట సఖుడయ్యాడు. ప్రకృతి ఒడిలో లీనమై గోవులకు పూజార్హత కల్పించారు. తల్లిలాంటి పల్లెల విలువలను తెలిపారు. కృష్ణుడు అష్టమినాడు గోకులంలో జన్మించారు. గనుకే ఆయన జన్మదినాన్ని గోకులాష్టమిగా పేర్కొంటారు. ప్రభుత్వం కూడా గోవుల సంరక్షణకు ప్రత్యేక పథకాలు అమలు చేస్తోంది. ముఖ్యంగా పలు స్వచ్ఛంద సంస్థలు గోశాలలు ఏర్పాటు చేస్తున్నాయి.

**ఉట్టికొట్టే సంబరం..యువతలో ఉత్సాహం:**

ఉట్టికొట్టే సంబరాన్ని ఉత్తర భారతంలో దీనిని దహిహండి అని పిలుస్తారు. ఇంటింటికి వెళ్లి మట్టికుండలో పెరుగుపాలు చిల్లర డబ్బులు

సేకరించి దానిని ఉట్టిలో పెట్టి ఆ తరువాత పొడవైన తాడుతో కట్టి కిందకి పైకి లాగుతూ ఉంటే ఆ ఉట్టిని పగలగొట్టడానికి వేరొకరు ప్రయత్నం చేస్తూ ఉంటారు.. మొత్తానికి ఒక్కరుగా కానీ, సమిష్టిగా కాని ఉట్టి కొట్టే వేడుకను జరుపుకుంటారు.. వసంత నీళ్లు పోస్తూ ఉంటే యువత ఉట్టి కొట్టడానికి చూపించే ఉత్సాహం అంతా ఇంతా కాదు..దీంతో చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా ఊరంతా సందడి చేస్తారు..

దుష్టశిక్షణ..శిష్టరక్షణ:–

దుష్టులను శిక్షించడం..మంచివారిని రక్షించడం అన్న గీతోపదేశంలో మానవాళికి దిశనిర్థేశం చేసారు కృష్ణభగవానుడు.. మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి ఆయన.. మహాభాగవతం కథలను విన్నా.. దృశ్యాలను తిలకించినా జీవితానికి సరిపడా విలువలెన్నో బోధపడతాయి.. ఆ కావ్యం ఇప్పటి పరిస్థితులకు ఒక మార్గదర్శకంగా ఉండటం కృష్ణుడి మహోన్నత వ్యక్తిత్వానికి, ఆయన లీలలకు అద్దం పడుతోంది.. ద్వాపర యుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.. అందుకే ఆయన్ను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తున్నారు.. వివిధ రూపాల్లో సంప్రదాయాలతో భక్తి ప్రపత్తులతో కృష్ణుడిని కొలుస్తున్న ఆయా రాష్ట్రాల వారి సంస్కృతి, సంప్రదాయలు మన భారతీయ సంస్కృతికి విలక్షణమైన అందాన్ని తెస్తాయి..

## స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకుంటాం

**నందికొట్కూరు, ఆగస్టు 25,ప్రభాతవార్త:** రైతుల మోటార్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకుంటామని ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో మండల రైతు సంఘం ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు కేంద్రంలో బిజెపి మూడో సారి అధికారంలోకి వచ్చిన వెంటనే 2022 ఇధ్యుత్ చట్టాన్ని అమలు చేసేందుకు రైతులపై రుద్దడానికి రాష్ట్ర ప్రభుత్వాలను పురమాయించే దిశగా అడుగులు వేస్తున్నదనిదీనిని టిడిపి కూటమి కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని ఆయన తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తలొగ్గి గత వైసిపి ప్రభుత్వం ఇండ్లకు, వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ఒప్పందం చేసుకుందన్నారు. ప్రతిపక్షంలో ఉండగా టిడిపి స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ కోర్టులో సైతం పిటిషన్ వేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత దానిని రద్దు చేయకపోగా అమలుకు కూటమి ప్రభుత్వం మీటర్ల ఏర్పాటుకు సిద్దం కావడం దారుణమని, వెంటనే స్మార్ట్ మీటర్లను వెనక్కి పంపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు విజసుధాకర్, స్వామన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## 27న పగిడ్యాల జెడ్పీపాఠశాల యాజమాన్యకమిటీ ఎన్నికలు సజావుగా జరిగేనా !

: పగిడ్యాల జెడ్పీపాఠశాల యాజమాన్యకమిటీ ఎన్నికలు మూడు దఫాలుగా వాయిదా
: విద్యార్థుల తల్లిదండ్రులు పనులు వదులుకొని ఎన్నికలకు మేం రామ్ బాబోయ్
: అధికారులకు తలనొప్పిగా మారిన జెడ్పీ పాఠశాలయాజమాన్య కమిటీ ఎన్నికలు
: 27నజెడ్పీపాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహిస్తాం ఎంఈఓ సుభాన్




**పగిడ్యాల, ఆగస్టు 25, ప్రభాతవార్త**

పగిడ్యాల జెడ్పీపాఠశాల యాజమాన్య ఎన్నికలు ఈనెల 27వతేదీన సజావుగా జరిగేనా .! అనీ పలువురు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల యాజమాన్యకమిటీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈనేపథ్యంలో పగిడ్యాల మండలంలో ఈ నెల 8వతేదీన నిర్వహించిన పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నిలు 3 జెడ్పీపాఠశాలలు, 19 ప్రాథమిక, 2 ప్రాథమికోన్నత, కస్తూర్భా, ఏపి మోడల్‌స్కూల్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నికలు సజావుగా జరిగాయి. అయితే పగిడ్యాల జెడ్పీపాఠశాల యాజమాన్యకమీటీ ఎన్నికలు ఈ నెల8వతేదీ కోరంలేనందున 14 వతేదీకి వాయిదావేశారు. అయితే 14వతేదీ కూడా కోరం లేనందున 24వతేదీకి వాయిదా వేశారు. అయితే మూడవదఫాకూడా కోరంలేనందున వాయిదా వేస్తువస్తున్నారు. ఇలా మూడుదఫాలుగా వాయిదా వేయడం వల్ల తాము పనులు వదులుకొని రావడానికి ఇబ్బందుపడుతున్నాము కావున మేము రాము బాబోయ్ అంటూ విద్యారి ్థనీ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలయాజమాన్య కమిటీఎన్నికలపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనికంతటికి కారణం రాజకీయ జోక్యంతో పాటు అదిపత్యపోరు వల్ల పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు వాయిదల మీద వాయిదాలు పడటంవల్ల విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల పట్ల అసహనంవ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 8వతేదీన మండలంలోని ఆయా పాఠశాలల యాజమాన్య ఎన్నికల్లో గెలిపొందిన చైర్మెన్, వైస్ చైర్మెన్‌లకు స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ఎంపిడిఓ బివి.రమణ, ఎంఈఓ పి.సుభాన్, ఈఓఆర్‌డి అవగాహన కల్పించడం జరిగింది. అయితే పగిడ్యాల జెడ్పీపాఠశాల యాజమాన్యకమిటీ ఎన్నికలు వాయిదా పడటంవల్ల చైర్మెన్,వైస్ చైర్మెన్‌నులు మండల అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరుకాలేకపోయారు. అయితే పగిడ్యాల జెడ్పీపాఠశాల యాజమాన్యకమిటీ ఎన్నికలు వాయిదాలు పడటంవల్ల సత్వరమే నిర్వహించాలనీ జిల్లా అధికారుల నుండి అదేశాలు రావడంతో వారు ఎన్నికలు వాయిదాపడటం పట్ల స్థానిక అధికారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనికితోటు రాజకీయ నాయకుల ఆదిపత్యపోరుకారణం ఏమి చేయాలో దిక్కుతోచక స్థానిక, సార్వత్రిక ఎన్నికలకన్నా భిన్నంగా పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు మారాయనీ, ఒక మాటలో చెప్పాలంటే తలనొప్పిగా మారి ఒదనీ అదికారులు వాపోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల యాజమాన్యకమిటీ ఎన్నికలు నిర్వహించలేమనీ పాఠశాలప్రధానోపాధ్యాయులుతెగేసి చెప్పడం జరిగింది. శుక్రవారం 24వతేదీ కోరం లేనందున వాయిదా వేయడంతో జిల్లా అధికారుల 27వతేదీ పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించాలనీ ఆదేశించారు. ఈసారైనా పగిడ్యాల యాజమాన్య కమిటీ ఎన్నికలు వాయిదా పడకుండా జరుగుతాయాలేదా అనీ పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పనుల కాలం వల్ల పొలాల్లో నిమగ్నమైనందున విద్యార్థుల తల్లిదండ్రులు పదేపదే పాఠశాల యాజమాన్యకమిటీ ఎన్నికల్లో పాల్గొనేందుకు ఆవక్తిని చూపడంలేదనడంలో అతిశయోక్తిఏమాత్రంలేదు.

27వతేదీ పగిడ్యాల జెడ్పీపాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహిస్తాం - మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ మండల కేంద్రమైన పగిడ్యాల జెడ్పీపాఠశాల యాజమాన్యకమిటీ ఎన్నికలు మూడు దఫాలుగా కోరంలేనందున వాయిదావేయడం జరిగిందనీ, నాల్గువ దఫా ఈనెల 27వతేదీన ఉన్నతాధికారుల అదేశాలమేరకు పగిడ్యాల జెడ్పీపాఠశాలయాజమాన ్యకమిటీ ఎని ్నకలు నిర్వహిస్తామనీ, కావున విద్యార్థుల తల్లిదండ్రులు అందరు పాల్గొని చైర్మెన్, వైస్ చైర్మెన్‌ను ఎన్నుకోవాలనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ కోరారు.

## ఘనంగా బి.పి.మండల్ జయంతి వేడుకలు



**ఆదోనిలీగల్, ఆగస్టు25, ప్రభాతవార్త;** ఆదోని డివిజన్ బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బి.పి.మండల్ జయంఇని పురస్కరించుకుని స్థానిక బీసీ ఫెడరేషన్ కార్యాలయంలో ఆదివారం బి.పి.మండల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు పాల్గొని మాట్లాడారు. బి.పి.మండల్ పూర్తి పేరు బిందేశ్వరి ప్రసాద్ మండల్ అని చెప్పారు. భారతదేశ పార్లమెంట్ సభ్యుడు, సంఘ సంస్కర్త అయిన బి.పి.మండల్ రెండవ వెనకబడిన తరగతుల కమిషన్ అయిన మండల కమిషన్‌గా సుపరిచితుడని చెప్పారు. ఉత్తర బీహార్‌లోని సాహర్సలో అత్యంత ధనికులైన యాదవ్ జమీందారి కుటుంబంలో జన్మించాడని, కమిషన్ భారతదేశంలోని ప్రజల్లో ఒక భాగాన్ని అదర్ బ్యాక్ వర్డ్ క్లాసెస్ (ఓబీసీ స్), ఇతర వెనకబడిన కులాలుగా నివేదిక ప్రకారం నివేదించేందుకు కృషి చేశాడన్నారు. ఇండియాలో సగం కన్నా ఎక్కువ ఉన్న వెనకబడిన తరగతుల వారు తరతరాలుగా భారతీయ సమాజానికి సేవ చేస్తున్నారని, కానీ వారు మాత్రం అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారన్నారు. వారి అభివృద్ధికి కృషి చేసిన గొప్ప వ్యక్తి బి.పి.మండల్ అని, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ సలహాదారులు బండారి రాజేశ్వరరావు, అడ్వకేట్ శివకుమార్‌స్వామి, పట్టణ గౌరవ సలహాదారులు యు.సోమశేఖర్, బి.మల్లేశ్వరప్ప, బీజేపీ సీనియర్ నాయకులు మలేకర్ శ్రీనివాసులు, ఉరుకుందుగౌడ్, ఆర్ట్స్ కాలేజీ లెక్చరర్ నల్లారెడ్డి, చిన్న ఈరప్ప, రిటైర్డ్ టీచర్ రామలింగప్ప, జి.ఆనంద్, యల్లప్ప, బెస్త రంగన్న, ఉదయ్, కె.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**నందికొట్కూరు,ఆగస్టు 25,ప్రభాతవార్త :**

ఈ నెల 26 నుండి 28 వరకు ప్రభోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లుగా సమితి సభ్యులు తెలిపారు. పట్టణంలోని కాలేజీ రోడ్డు నందు ఏర్పాటు చేసిన మండపం వద్ద సోమవారం ఉదయం 9 గంటలకు మండపం వద్ద భగవద్గీత పఠనంతో ప్రారంభమవుతుందని, 27 న ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, 28న పట్టణంలో స్వామివారిని కళాకారులతో అత్యంత వైభవంగా ఊరేగింపు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలిపారు.

## కోడుమూరులో ప్రారంభమైన క్రిష్ణాష్టమి వేడుకలు



**కోడుమూరు,ఆగస్టు 25, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలో ఆయా గ్రామాలల్లో ఆదివారం ఘనంగా క్రిష్ణాష్టమి వేడుకలు ప్రారంభమయ్యాయి. స్థానిక శ్రీ ధీక్షా పాఠశాలల్లో గత రెండు రోజుల నుంచే శ్రీక్రిష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని పాఠశాల అధ్యాపక బృందం పాఠశాలల విద్యార్థిలతో శ్రీకృష్ణుని వేశాధారణలతో చూపరులను ఎంతో అకర్షించారు. అంతే గాక ఆటపాటలతో అలరిస్తూ ఆకట్టూకుంటున్నారు. సోమవారం జరిగే ఉట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పాఠశాల అధ్యాపక బృందం ప్రత్యేక ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. చిన్నారుల వేషాధరణలను చూసేందుకు విద్యార్థుల తల్లీదండ్రులు పాఠశాలకు వచ్చి వేడుకలను తిలకిస్తూన్నారు. ఈ వేడుకలల్లో పాఠశాల అధ్యాపక బృందం రవికుమార్,శిరీష తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ జయంతి వేడుకలను విజయవంతం చేయండి

**వెల్దుర్తి,ఆగస్టు25,ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణంలోని పసుల దేవాలయంలో గల శ్రీ రుక్మిణి కృష్ణ దేవాలయంలో ఈనెల 26న సోమవారం శ్రీ కృష్ణ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని శ్రీ కృష్ణ జయంతోత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ సోమవారం ఉదయం 6గంటలకు శ్రీ రుక్మిణి కృష్ణ పరమాత్మలకు పంచామృత అభిషేకం, 8.30గంటలకు గో పూజ, 10.30 గంటలకు మహామంగళహారతి వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ ఉంటుందన్నారు. 11.00గంటలకు వెల్దుర్తి గ్రామ పురవీధుల గుండా శ్రీ కృష్ణుని ఊరేగింపు కార్యక్రమం, మధ్యాహ్నం 1గంటకు ఉట్టి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం భక్తులందరికి అన్నదాన కార్యక్రమం, తీర్థ ప్రసాదాల అందజేత ఉంటుందన్నారు. ఈ వేడుకలకు భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి అందరు ఆహ్వానితులే అని వారు అన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి ; జెడ్పీటీసీ సభ్యుడు లింగప్ప



**హాలహర్వి, ఆగస్టు25, ప్రభాతవార్త;** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని జెడ్పీటీసీ సభ్యుడు లింగప్ప అన్నారు. ఆదివారం స్థానిక వెలుగు కార్యాలయంలో లక్ పతిదీదీ పథకం పై పొదుపు సంఘం సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్ పతి దీదీ పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు కుటీర పరిశ్రమ ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందవచ్చన్నారు. లక్ పతిదీదీ పథకం ద్వారా మహిళలకు జీవనోపాధి కోసం ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మహిళలు అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో వెలుగు సీసీ శివయ్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, ఆయా గ్రామాల వెలుగు సీసీలు, పొదుపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గోడ పత్రికలను విడుదల చేసిన సిపిఐ శ్రేణులు



**కోడుమూరు,ఆగస్టు 25, ప్రభాతవార్త :** వచ్చే నెల విశాఖపట్నంలో జరిగే ఎఐటియూసి జాతీయ సమితి సమావేశాలల్లో భాగంగా ఆదివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి హజరైన జిల్లా ఎఐటియుసి అధ్యక్షుడు మధు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఆనాడే కార్మిక సంఘాలు పోరాడిన చరిత్ర ఎఐటియుసికే దక్కిందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై జాతియ సమావేశంలో నేతలతో జరిగే భవిష్యత్ కార్యాచరణల అనంతరం జరిగే పోరాటాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణను చేసే ఆలోచనను విరమించుకోవాలని వాటిపై బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పోరాటాలను సాగించనున్నామన్నారు. అంతే గాక రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలో జరిగే మధ్యాహ్న భోజన నిర్వాహకురాలను అందరినీ ప్రభుత్వ ఉదో ్యగులుగా మార్చాలన్నారు. అదే విధంగా ఔట్‌సోర్సి ంగ్ విధానాలను రద్దు చేయాలని, చేనేత రంగాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి బి.రాజు, ఎఐటియుసి నాయకులు ఎం.చిన్నరాముడు, కోటకొండ మద్దిలేటి, బజారి, మణి, మధు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు తప్పవు



**గూడూరు,ఆగస్టు 25, ప్రభాతవార్త :** శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవని గూడూరు ఎస్.ఐ తిమ్మయ్య హెచ్చరించారు. ఆదివారం ఆయన గూడూరు పిఎస్‌కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయిని, వీటిపై ముందుగా తాను అవసరమయ్యే చర్యలు తీసుకుంటానన్నారు. బస్టాండు కూడలిల్లో రోడ్డు ఇరుపక్కల తోపుడు బండ్లు ఏర్పాటు చేస్తున్నారని, వీటి వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని వీటిపై చర్యలు తీసుకుంటానన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజలు సహకరించాలన్నారు. అలాగే అలాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతానన్నారు. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ వ్యాపారాలను ప్రొత్సహించే వారిపై పోలీసుల నిఘా ఉంటుందని, ఇలాంటి వాటిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇది వరకు ఇక్కడ పనిచేస్తున్న ఎస్.ఐ హనుమంతయ్య ఎస్పీబిఐకు బదిలీ అయ్యారు.

## అంధులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

**- జూనియర్ సివిల్ జడ్జి హేమ**



**ఆలూరు రూరల్, ఆగస్టు25, ప్రభాతవార్త:** అంధులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఆలూరు జూనియర్ సివిల్ జడ్జి హేమ సూచించారు. ఆదివారం ఆలూరు పట్టణంలోని బ్రెయిలీ భగవద్గీత ఆలయం వద్ద ఉపాధ్యాయుడు బుర్ల లక్ష్మన్న అంధుల కోసం తెలుగులో తర్జుమా చేసి అచ్చు వేయించిన బ్రెయిలీ భగవద్గీత పుస్తకాన్ని, శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ జీవిత చరిత్రను రచించి అచ్చువేసిన పుస్తకాలను ఆమె ఆవిష్కరించారు. అంధుల కోసం శ్రమించి పుస్తకాలను అచ్చు వేయించిన బుర్ల లక్ష్మన్నను జడ్జి అభినందించారు. అనంతరం కృష్ణుడు జీవిత చరిత్ర పై నిర్వహించిన వ్యాసరచన వకృత్వ పోటీల్లో ప్రతిభ కనబరిచిన మోడల్ స్కూల్ విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రంగమ్మ, ఉపాధ్యాయులు సద్గురు మహాదేవమ్మ, న్యాయవాది వాయుజిత్తమరావు, రిటైర్డ్ ఉద్యోగులు వీరస్వామి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఐక్యంతో యాదవుల హక్కుల కోసం ముందుకు వెళ్దాం

**: అఖిల భారత యాదవ రాయలసీమ జోన్ అధ్యక్షులు శకునాల శివరామకృష్ణ**
**: ప్రభుత్వాలు రాజకీయంగా, ఆర్థికంగా యాదవుల అభివృద్ధికి సహకరించాలి**
**: ఆత్మకూరు పట్టణంలో విజయవంతంగా ముగిసిన అఖిలభారత యాదవ మహాసభ**
**: కార్యక్రమానికి హాజరైన పలువురు యాదవ ప్రముఖులు**



**ఆత్మకూరు,ఆగస్టు25,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఐక్యంతో యాదవుల హక్కుల కోసం ముందుకు వెళ్లే విదంగా నేటి యువతరం ఆదర్శంగా నిలవాలని రాయలసీమ అఖిల భారత యాదవ జోన్ అధ్యక్షులు శకునాల శివరామకృష్ణ తెలిపారు. ఆదివారం పట్టణంలోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో అఖిల భారత యాదవుల మహాసభను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అఖిల భారత యాదవుల మహాసభ రాష్ట్ర ఉపాధ్యాక్షులు శేషఫాణి యాదవ్, కాటమరాజు యాదవ భూసాధన సమితి అధ్యక్షులు చింతల మోహన్‌రావు యాదవ్, కర్నూలు జిల్లా అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు సింధు నాగేశ్వరరావు యాదవ్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాని కొనసాగించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలలో యాదవులు ఒక్కరని గుర్తు చేశారు. రాజకీయంగా, ఆర్థికంగా ఉపాధి అవకాశాలలో యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉండే విదంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యాదవులకు ప్రత్యేక స్థానం కల్పించాలని అన్నారు. గొర్రెల కాపాలదారులకు భూమిలేని యాదవులకు యాదవ కార్పోరేషన్ ద్వారా భూములు, సబ్సిడి రుణాలు, పొటెళ్ళ పెంపకాలకు యూనిట్లు ఏర్పాటు చేసే విదంగా ప్రభుత్వం ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. రాయలసీమ జోన్‌లో ఎంతో మంది ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ యువత ఇళ్ళకే పరిమితమైయారని రాయలసీమ జోన్ అధ్యక్షులు శివరామకృష్ణ మాట్లాడారు.. నేటి యువతరం అఖిల భారత యాదవ సంక్షేమానికి కృషి చేసేవిదంగా కలసి కట్టుగా తమ హక్కులను సాదించుకునేందుకు ముందుకు రావాలని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయాల పరిణామాల దృష్ట్య కొన్ని రాష్ట్రాలలో యాదవులపై దాడులు, బెదరింపులు, దౌర్జన్యాల రాజకీయాల కొనసాగిస్తూ యాదవులను చిన్నచూపు చూడడం సర్కైందికాదని చెప్పారు. శ్రీశైలం నియోజకవర్గంలో రాయలసీమ జోన్ అధ్యక్షులు శివరామకృష్ణ ఆధ్వర్యంలో యువతకు సరికొత్త ఉపాధి అవకాశాలు కల్పించే విదంగా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నట్లు అఖిల భారత యాదవుల మహాసభలో వివరించారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన సీనియర్ యాదవ సంఘం నాయకులు జయకృష్ణ యాదవ్‌ను కాటమరాజు యాదవ భూసాధన సమితి రాయలసీమ కోఆర్డినేటర్ ఎంపిక చేయడం హర్శించదగ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ బాలస్వామియాదవ్, అఖిల భారత యాదవుల సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు రఘురాము యాదవ్, మహిళ నాయకురాలు ఉమాదేవి, నందికొట్కూరు మదుసుదన్ యాదవ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పుల్లగుమ్మిలో ఉచిత వైద్యశిబిరానికి విశేషస్పందన



**వెల్దుర్తి, ఆగస్టు25, ప్రభాతవార్త**

మండలంలోని పుల్లగుమ్మి గ్రామంలో కర్నూలు అమీలియో వైద్యశాల ఎండి డాక్టర్ సి.లక్ష్మీప్రసాద్ సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేషస్పందన లభించింది.గ్రామపెద్దలు తెదేపా సీనియర్ నాయకులు మురసాని నాగేశ్వరరెడ్డి ఆ శిబిరానికి వచ్చి వైద్యపరీక్షలు చేయించుకున్నారు.గ్రామ ప్రజలందరికి వైద్యపరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు.దాదాపుగా వందల సంఖ్యలో గ్రామ ప్రజలు వైద్యశిబిరానికి చేరుకోగా ఆ వైద్యశాల వైద్యనిపుణల పర్యవేక్షణలో అన్ని రకాల రోగాలకు వైద్యపరీక్షలను ఉచితంగా చేసి మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తనయుడు వెంకటేశ్వర్లు,జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జయప్రదం చేయండి



**నంద్యాల, ఆగష్టు 25,ప్రభాతవార్త:** పట్టణంలోని పద్మావతి నగర్ శ్రీకృష్ణ మందిరంలో ఈ నెల 27వ తేదీన జరిగే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నామని జయప్రదం చేయాలని యాదవ సంఘం కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం ఆహ్మాన పత్రికలు విడుదల చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు నంద్యల పట్టణ మరియు పరిసర ప్రాంత హిందూ బంధూ మిత్రులు, శ్రీకృష్ణ భగవాన్ భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకోవాలన్నారు. మంగళవారం ఉదయం దివ్యదర్శనం, 8గంటలకు అల్పాహారం,9 గంటలకు గోపూజ, 10 గంటలకు వెన్నముద్ద వేలం, 11 గంటలకు ఉట్టి కొట్టే కార్యక్రమం, చెక్క భజన గ్రామోత్సవం ఉంటుందని వారు తెలిపారు.

## లయన్స్ అంతర్జాతీయ ఉత్తమ అవార్డు అందుకున్న యన్ వెంకటరామరాజు

**కర్నూలు విద్య, ఆగష్టు 25, ప్రభాతవార్త:** నెల్లూరులో జరిగిన లయన్స్ అంతర్జాతీయ అవార్డు ఉత్సవంలో ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు లయన్ యన్ వెంకటరామరాజు ఉత్తమ సేవా అవార్డును లయన్స్ గవర్నర్ వై నాగేశ్వర్‌రావు చేతుల మీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో మాజీ గవర్నర్ సుధా నాగేశ్వర్‌రావు లయన్ సభ్యులు లయన్ వెంకటేశ్వర్లు, లయన్ రాయపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## హిందూ ధర్మమే ప్రపంచానికి మార్గదర్శనం



**కర్నూలు విద్య, ఆగష్టు 25, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ షష్టిపూర్తి ముగింపు ఉత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా ప్రఖండ కేంద్రంగా జరుగుతున్న హిందూ ఆత్మీయ సమ్మేళనాలలో భాగంగా కర్నూలు జిల్లా శ్రీరామాలయ ప్రఖండ (1వ పోలీస్‌స్టేషన్ పరిధి)లో జరిగిన హిందూ ఆత్మీయ సమ్మేళనం పాతనగరంలోని పూల బజారులోని శ్రీ వాసవి పెద్ద అమ్మవారిశాలలో ప్రఖండ అధ్యక్షులు పి వెంకటేశ్వర్‌రావు సభాధ్యక్షులుగా తొలపలుకులతో కార్యక్రమం ప్రారంభమయింది. కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర సహకార్యదర్శి యస్ ప్రాణేష్ మాట్లాడుతూ భారత దేశం ప్రపంచ దేశాల్లో ప్రబల శక్తిగా మారుతోందని ప్రపంచ దేశాలకు రాబోయే రోజుల్లో "విశ్వ గురువుగా" మారబోతుందని జోష్యం చెప్పారు. పరిషత్ సామాజిక సమరసత ప్రాంత ట్రోలీ సభ్యులు రమణ మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ ప్రపంచవ్యాప్తంగా 125 దేశాల్లో తన కార్యకలాపాలను కొనసాగిస్తుందన్నారు. విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర సహ కోశాధికారి గుండా సుబ్రమణ్యం మాట్లాడుతూ 1964 సంవత్సరంలో అవిర్భవించిన విశ్వహిందూ పరిషత్ దేశంలో హిందుత్వానికి వచ్చే అన్ని సమస్యల కోసం పోరాడుతూ దేశవ్యాప్తంగా హిందూ సంఘటన కోసం పనిచేస్తుందన్నారు. కర్నూలు జిల్లా అధ్యక్షులు టిసి మద్దిలేటి మాట్లాడుతూ పరిషత్‌లోని వివిధ విభాగాల ద్వారా సేవా సురక్ష, సంస్కార అనే ద్యేయం వ్యాఖ్యాలతో పనిచేస్తుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కోశాధ్యక్షులు సందడి మహేశ్వర్, జిల్లా కార్యదర్శి మాళిగి భాను ప్రకాష్, కార్పొరేటర్ కోట్ల విక్రం సింహారెడ్డి, జిల్లా సేవా ప్రముఖ్ తుంగా రమేష్, మానవతా సేవా సంస్థ సభ్యులు యుగంధర్, రామాలయ వెంకటేశ్వరస్వామి, ప్రఖండ కార్యదర్శులు కరణం సుధాకర్, కమలాపురం సునీల్, జిల్లా సహకార్యదర్శి గూడూరు గిరిబాబు, శేషగిరి, అచ్చి, రంగస్వామి, రామకృష్ణ, భాస్కర్,రాజేష్, వెంకటేశ్వరస్వామి, ప్రఖండ బజరంగదళ్ కన్వీనర్ కోట్ల తిమ్మారెడ్డి, దాదిపోగు రాజు,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పెన్సిల్ ముక్కపై శ్రీకృష్ణుని బొమ్మ

**- మంత్రాలయం సూక్ష్మ కళాకారిణి ప్రతిభ**

**మంత్రాలయం,ఆగష్టు 25,ప్రభాతవార్త:** మంత్రాలయం పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారిణి నళిని మనసాని మరోసారి తన ప్రతిభను చాటుకుంది. పెన్సిల్‌ముక్కపై శ్రీకృష్ణుని బొమ్మగీసి ఔరా అనిపంచింది. నేడు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా 8 ఎంఎం వెడల్పు,1 సెం.మీ ఎత్తులో సుమారు నాలుగు గంటలపాటు శ్రమించి ఈ శ్రీకృష్ణుని బొమ్మను తయారు చేసినట్లు నళిని తెలిపారు. గత ంలో కూడా ఈమె పలుమార్లు మైక్రోఆర్టులు వేశారు.పెనిన్సల్ ముక్కపై శ్రీకృష్ణుని బొమ్మ వేసిన కళాకారిణి గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.





## నియోజకవర్గంలో ఫిష్ యార్డు ఏర్పాటు చేయాలి



**జూపాడుబంగ్లా,ఆగష్టు 25.ప్రభాతవార్త:** నందికొట్కూరు నియోజకవర్గంలో ఫిష్ యార్డు ఏర్పాటు చేయాలని ఏపి మత్స్య కార కార్మిక సంఘం(ఏఐటియుసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఏఐటియుసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్‌బాబు ఆధ్వర్యంలో తాలుకా మత్స్యకార కార్మిక సంఘం సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరయిన నాగాంజనేయులు మాట్లాడుతు రాష్ట్రంలో ఉన్న మత్స్యకారులకు పాలక ప్రభుత్వాలు భరోసా కల్పించడంలో పూర్తిగా విఫలం చెందాయన్నారు.సముద్రాలలో,నదులలో జీవనం కొనసాగిస్తూ అభద్రతాభావంతో పని చేస్తున్న కార్మికులకు భీమా సౌకర్యం కల్పించాలన్నారు. కార్మికునికి పెన్సన్ సౌకర్యంతో పాటు వలలు, బోటు, టూవీలర్ ఉచితంగా ఇవ్వాలని, చేపల వేటనే ఆసరగా చేసుకొని జీవిస్తున్న కార్మికులకు నీళ్ళు లేని సమయంలో భరోసా కింద నెలకు రూ.10 వేలు చెల్లించాలని, వ్యాపారానికి అనువుగా నియోజకవర్గంలో ఫిష్ యార్డు ఏర్పాటు చేయాలని, లైసెన్స్ కలిగిన ప్రతి కార్మికుడిని ప్రభుత్వం ఆదుకొని మత్స్యకార వ్యవస్థను బలోపితం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏపి చేతి వృత్తిదారుల సమైఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, గంగనాథ్ మాట్లాడుతు మత్స్యకార్మికులతో పాటు చేతి వృత్తిపై 28 రకాల వృత్తులపై ఆధారపడి పని చేస్తున్న కార్మికులందరికి భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నరసింహ్మా, నాగన్న, కార్మికులు పాల్గొన్నారు.

## శాంత్రిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు

**- ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి**



**పగిడ్యాల, ఆగష్టు 25,ప్రభాతవార్త :** ప్రశాంతమైన గ్రామాల్లో శాంత్రి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలుతీసుకుంటామనీ ముచ్చుమర్రి ఎస్ఐ సి.శరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం విలేఖరులతో ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రశాంతమైన పాడిపంటలు పొంగిపొరలే గ్రామాలలో అందరు కలిసిమెలసి జీవించినప్పుడు ఆరోగ్యరమైన వాతావరణం గ్రామాలలో నెలకొంటుందన్నారు. ప్రశాతంమైన గ్రామీణ ప్రాంతాలలో అశాంతిని సృష్టించి ప్రశాంతకు భగం కలిగించడం వల్లప్రయోజనం మాత్రం శూన్యమనీ దానివల్ల అశాంతిని సృష్టించేవారికి ప్రశాంతత ఏమాత్రం వుండదన్నారు. పగిడ్యాల మండలంలోని అన్నిగ్రామాల్లో ఆసాంఘీక కార్యక్రమాలు ఎవరు ప్రోత్సహించినా చేపట్టినా చర్యలు తప్పవన్నారు. అన్నిగ్రామాల్లో ప్రతేక నిఘా ఏర్పాటు చేశామనీ ఏమి చిన్న సంఘటనజరిగినా తమకు తెలిసిపోతుందనీ, తాము చేసే కార్యక్రమాలు ఎవ్వరికి తెలియవనీ భావించి తప్పుడు పనులకు పాల్పడితే పప్పులోకాలువేసినట్లేననీ అన్నారు. అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడేవారు ఎంతటివారినైనా ఉపేక్షించేప్రశక్తిలేదనీ చట్టప్రకారం చర్యలు తీసుకుంటామనీ ముచ్చుమర్రి ఎస్ఐ సి. శరత్ కుమార్‌రెడ్డితెలిపారు.

## కుమార స్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు25,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కొసం దేవస్థానం ఆదివారంనాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్య స్వామి (కుమారస్వామి) వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడింది. కాగా కుమారస్వామి వారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉధ్యోగ, వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని,ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారారోగ్యాలు,అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.



## పగిడ్యాల ఎస్సీబాలుర వసతిగృహానికి స్టార్‌టీవిని అందజేసిన లక్ష్మాపురం దాత



**పగిడ్యాల, ఆగష్టు 25,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పగిడ్యాలలోని ఏపీ.ఎస్సీబారుల సంక్షేమ వసతిగృహాంలో విద్యార్థులు వార్తలు సమాచారం తెలుసుకునేందుకు మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన నంద్యాల నాగభూషణ గౌడు రూ.20,000లు విలువచేసే 43ఇంచుల స్టార్‌టీవీని వసతిగృహం సంక్షేమ అధికారి విజయ బాబుకు అదివారం అందజేశారు. ఎస్సీబాలురి సంక్షేమ వసతిగృహం సందర్శించి విద్యార్థులు వార్తలు సమాచారం తెలుసుకునేందుకు టీవీ లేదనీతెలుసుకుని అందకు స్పందించిన రూ. 20,000లు విలువచేసే 43ఇంచులు కలిగిన స్టార టీవీని విరాళంగా ఆదివారం అందజేసినందుకు ఎస్సీబాలుర వసతిసంక్షేమ అధికారి విజయబాబుకు నాగభూషణగౌడుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భగా నంద్యాల నాగభూషణ గౌడు మాట్లాడుతూ ఏపీ ఎస్సీబాలురి సంక్షేమ వసతిగృహంలోని విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యారనీ తెలుసుకున్నానన్నారు. గ్రామీణ ప్రాంతంలోని ఎస్సీబాలుర సంక్షేమ వసతి గృహాంలో చదువుకున్న విద్యార్థులు పోటీ ప్రపంచంలో పోటీపరీక్షలకు నిలబడాలంటే విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ ముఖ్యమన్నారు. ఎస్సీబాలుర సంక్షేమ వసతిగృహం విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో వుంచుకుని టీవీని అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని మంచి మార్కులతో ఉతీర్ణతసాధించి సంక్షేమ వసతిగృహానికి, పాఠశాలకు విద్యార్థులు వారి తల్లిదండ్రులకు మంచి పేరుతీసుకుని రావాలనీ నంద్యాల నాగభూషణ గౌడు అన్నారు. ఎస్సీబాలుర సంక్షేమ వసతిగృహానికి టీవీని అందజేసిన నాగభూషణం గౌడుకు సంక్షేమ వసతి గృహ అధికారి విజయబాబు,సిబ్బంది, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## గణేష్ ఉత్సవ నూతన కమిటీ ఏర్పాటు



**నందికొట్కూరు,ఆగష్టు 25,ప్రభాతవార్త:** నందికొట్కూరు కేంద్ర గణేష్ ఉత్సవ వేడుకల నూతన కమిటీ ఏర్పాటు అయినట్లుగా ప్రధాన కార్యదర్శి భానుప్రకాష్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని శ్రీలక్ష్మివేంకటేశ్వర కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో కమిటీ ఏర్పాటు జరిగింది. అధ్యక్షులుగా బద్దుల శ్రీధర్, గౌరవ అధ్యక్షులుగా అలువాల బాలయ్య, గౌరవ సలహాదారులుగా భాస్కర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాక్షులుగా రామిరెడ్డి, కృష్ణారెడ్డి, రంగస్వామి, ప్రధాన కార్యదర్శిగా భానుప్రకాష్‌రెడ్డి, సహాయ కార్యదర్శిలుగా వెంకటేష్, రవికుమార్‌రెడ్డి, పాణ్యం వేణు,రవి, శ్రీకాంత్‌గౌడ్, ఆర్ట్ శ్రీను,రవికుమార్, జయన్న, సురేష్,రాజశేఖర్, కోశాధికారిగా శేఖర్, న్యాయ సలహాదారులుగా వీరబొమ్మ సత్యనారాయణ, వెంకటరాముడు, మీడియా సెల్ కన్వీనర్‌గా సోమలింగేశ్వరుడు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతు సెప్టెంబర్ 7వ తేదీ నుండి జరిగే గణేష్ ఉత్సవాల వేడుకలను అత్యంత భక్తిశ్రద్దలతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకొని విజయవంతం చేద్దామని వారు పిలుపు నిచ్చారు.

## నీలి షికారి పేటలో భారీగా సారా ఊట ధ్వంసం



**నందికొట్కూరు,ఆగష్టు 25,ప్రభాతవార్త:** పట్టణంలోని నీలిషికారి పేటలో పోలీసులు దాడులు నిర్వహించి భారీగా బెల్లం ఊట, సారాను ధ్వంసం చేశారు. ఆదివారం ఉదయం నంద్యాల జిల్లా ఎస్పీ ఆదరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆత్మకూరు డియస్పీ రామాంజినాయక్ పర్యవేక్షణలో పట్టణ సి.ఐ.వై.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రూరల్ సి.ఐ.టి.సుబ్రమణ్యం కార్డెన్ సెర్చ్ మరియు నాకాబంది నిర్వహించారు. ఇంటింటిని సోదా చేసి, అలాగే సారా తయారి స్థావరాలపై దాడులు చేసి డ్రమ్ములు, బిందెలలో భారీగా నిల్వ ఉన్న బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లుగా సిఐలు తెలిపారు. అలాగే 50 లీటర్ల నాటు సారాతో పాటు నెంబర్ ప్లేట్‌లేని ఒక మోటారు సైకిల్‌ను సీజ్ చేసినట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు జి.సురేష్‌బాబు, లక్ష్మినారాయణ, ఓబులేషు, సిబ్బంది పాల్గొన్నారు.

## 28న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**నందికొట్కూరు,ఆగష్టు 25,ప్రభాతవార్త:**

ఈ నెల 28న పట్టణ మున్సిపల్ కౌన్సిల సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరగుతుందని కమీషన్ టి.సుధాకర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కావున సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కమీషనర్ తెలిపారు.

# మహిళలను లక్షాధికారులను చేయడమే లఖ్-పతి దీదీ

**-663 పొదుపు స్వయం సహాయక సంఘాలకు రూ.62.64 కోట్ల బ్యాంక్ రుణాల పంపిణి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల,ఆగష్టు 25,ప్రభాతవార్త:** లఖ్-పతి దీదీ కార్యక్రమం కింద మహిళలు తమ జీవనోపాదులను పెంపొందించుకొని పిల్లలను చదివించు కోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా తెలిపారు. ఆదివారం మహారాష్ట్రంలోని జెల్గాన్ నుంచి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లఖ్-పతిదీదీ కార్యక్రమం కింద దేశ ప్రధాని నరేంద్రమోడీ మహిళలను సత్కరించే కార్యక్రమాన్ని నంద్యాల కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో లైవ్ ద్వారా జిల్లా కలెక్టర్ జి,రాజకుమారి, డిఆర్డీఏ వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ వై.బి.శ్రీధర్‌రెడ్డి స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొని వీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతు లఖ్-పతిదీదీ కార్యక్రమం కింద మహిళలను లక్షాధికారులను చేయాలన్న ప్రధాన ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. గతంలో మమిళలు ఇంటికే పరిమితమై తమ పిల్లలను చదివించుకొనిఆధారపడే వారిని ప్రస్తుత జనరేషన్‌లో ఒకర్దిదరికే పరిమితమైన కొడుకు కంటే కూతురికే అధిక ప్రాధాన్యతనిస్తూ వివిధ వైవిధ్యమైన జీవనోపాదులపై ఆధారపడి జీవిస్తున్నార న్నారు. పిల్లల ఆరోగ్యం చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టివారి ఉన్నత స్థితికి పాటుపడాలని సూచించారు. జిల్లాలో 663 స్వయం సహాయక సంఘాల సభ్యులైన లఖ్-పతిదీదీలకు రూ.32.64 కోట్లు భ్యాంకుల పంపిణి చేస్తున్నామన్నారు. లఖ్-పతిదీదీ అంటే ఒక లక్షరూపాయలు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక కుటుంబ ఆదాయాన్ని ఆర్జించే ఒక స్వయం-సహాయక సంఘ సభ్యురాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లాలో 663 స్వయం సహాయక సంఘాల లఖ్-పతిదీదీలకు రూ.62.64 కోట్ల బ్యాంక్ రుణాలకు సంభంధించి మెగా చెక్కును జిల్లా కలెక్టర్ , డి.ఆర్డీఏ.పి.డి. లు పంపిణి చేశారు. అలాగే నాలుగు మండలాల మహిళా సమాఖ్యలకు రూ.40 లక్షల సిఐఎఫ్ నిధులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎం దానం, ఎపిఎంలు సురేష్, ఎల్లయ్య,శ్రీనువాసులు, బాబురావు, పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు

- అన్ని కౌంటర్‌లు భక్తులతో కిటకిట
- భక్తులను ఆశీర్వదించిన పీఠాధిపతి





**మంత్రాలయం,ఆగస్టు 25,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనానికి భక్తులు ఆదివారం పోటెత్తారు.శ్రావణమాసంఅందులో ఆదివారం,సోమవారం వరుసగా రెండురోజుల పాటు సెలవులు రావడంతో భక్తులు స్వామివారి దర్శనానికి అధిక సంఖ్యలో విచ్చేశారు.సాధారణ,,విఐపి క్యూలైన్‌లు,పరిమళ ప్రసాద కౌంటర్‌లు,శ్రీమఠం ప్రాకారం,తుంగభద్ర నదీ పరిసరాలు, అన్నపూర్ణ భోజనశాల తదితర ప్రాంతాలు భక్తులతో నిండిపోయాయి.ఏపినుండే కాక కర్ణాటక,తమిళనాడు, తెలంగాణ,మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు భక్తులకు తప్తముద్రధారణ చేశారు.భక్తులను ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత,పండితకేసరి రాజా ఎస్ గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి,జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు,వెంకటేష్‌జోషి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహామూర్తి,పిఆర్‌ఓ వ్యాసరాజాచారి.ద్వారపాలక అనంత స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు25,ప్రభాతవార్త**

లోక కల్యాణం కొసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# పోలీసు సబ్ డివిజన్ పరిధిలో రౌడిషీటర్‌లపై ప్రత్యేక నిఘా

: ప్రతి ఆదివారం తప్పని సరిగ్గా కౌన్సిలింగ్ నిర్వహిస్తాం
: సత్ప్రవర్తన మెలిగి ఉండకపోతే తాటతీయక తప్పదు
: సమాజంలో పౌరులుగా జీవించే హక్కు అందరికి ఉంది
: మట్కా, నాటుసారా, అక్రమ బెల్టుషాప్‌లు, రేషన్ మాఫియాపై అడ్డుకట్ట
: రౌడిషీటర్‌లకు కౌల్సింగ్ నిర్వహించిన డిఎస్పీ రామాంజినాయక్








**ఆత్మకూరు, ఆగష్టు25,ప్రభాతవార్త:** పోలీసు సబ్ డివిజన్ పరిధిలో రౌడిషీటర్‌ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని స్థానిక పోలీసు స్టేషన్‌లో రౌడిషీటర్, మట్క బీటర్లు, నాటుసారా అక్రమ బెల్టుషాప్‌లు, రేషన్ మాఫియాకు కొమ్ముకాస్తున్న అక్రమార్కులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. నేటి సమాజంలో సత్ప్రవర్తనతో మెలిగి ఉండకపోతే ఎంతటి వారినైన తాటతీయక తప్పదని వివరించారు. సమాజంలో పౌరులుగా జీవించే హక్కు అందరికి ఉందని తెలిపారు. పోలీసు సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక శక్తులకు కొమ్ముకాస్తు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే రౌడిషీటర్‌లతో సమానంగా ఎంతటి వారినైన ఊరు బహిష్కరణ చేయక తప్పదని ఘాట్‌గా హెచ్చరించారు. ముఖ్యంగా పోలీసు సబ్ డివిజన్ పరిధిలో 11 పోలీసుస్టేషన్‌ల పరిధిలో ప్రతి ఆదివారం రౌడిషీటర్‌లకు కౌన్సిలింగ్ ఇచ్చే విదంగా సిఐ, ఎస్‌ఐలు, ప్రత్యేక చొరవ తీసుకోవాలని వివరించారు. నందికొట్కూరు పట్టణంలోని శికారి పేటలో డిఎస్పీ రామాంజి నాయక్ పర్యవేక్షణలో నాటుసారా తయారి కేంద్రాలపై 1000 లీటర్ల బెల్లం ఊట, 50 లీటర్ల నాటుసారాను ధ్వంశం జరిగిందని మీడియాకు వెల్లడించారు. త్వరలోనే ఆత్మకూరు మండల పరిధిలో జరుగుతున్న అసాంఘిక శక్తులపై అడ్డుకట్టే వేసే విదంగా పోలీసుశాఖ ముందుకు వెళ్తొందని చెప్పారు. రౌడి జీవితంతో సమాజంలో ముందుకు వెళ్లితే కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఉంటుందని గుర్తు చేశారు. తెలిసో తెలియకనో తప్పు ఒప్పులు జరిన వాటిని సరిదిద్దుకునే విదంగా సత్ప్రవర్తన కలిగి మెలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఐ చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 26న ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

**నంద్యాల,ఆగష్టు 25,ప్రభాతవార్త:** ప్రతి సోమవారం కలెక్టరేట్ లోని సెంటీనరీ హాలులో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఈ నెల 26న శ్రీ కృష్ణాష్టమి పండుగ సంధర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ రాజకుమారి గణియా ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి వ్యయ ప్రయాసాలకోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని తెలిపారు. సెప్టెంబర్ 2వ తేదీన నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నేటి "ఫిర్యాదుల స్వీకరణ" రద్దు



**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 25, ప్రభాతవార్త:** ప్రతి సోమవారం నగర పాలక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరగనున్న విషయం తెలిసిందే. అయితే 26వ తేది (సోమవారం) శ్రీకృష్ణాష్టమి పండుగ పురస్కరించుకొని ప్రభుత్వం సెలవుదినం కావడంతో సోమవారం ఈకార్యక్రమాన్ని రద్దుచేస్తున్నట్లు కమిషనరు పివి రామలింగేశ్వర్ తెలిపారు. ఈమేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలకు ఏమైనా స్థానిక సమస్యలుంటే మంగళవారం నుండి పనివేళల్లో ప్రజా ఫిర్యాదుల సేకరణ విభాగం హెల్ప్‌లైన్ నం.7422992299కు కాల్‌చేసి ఫిర్యాదు చేయవచ్చని తదుపరి సోమవారం నుండి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం యాధావిధిగా కొనసాగుతుందని వెల్లడించారు. శ్రీకృష్ణాష్టమి పండుగ సందర్భంగా నగర ప్రజలకు కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రారంభానికి సిద్ధమైన త్యాగరాజ కోదండ రామస్వామి ఆలయం



**కొలిమిగుండ్ల, ఆగష్టు25, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని నాయిబ్రాహ్మణ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన త్యాగరాజ సమేత కోదండ రామస్వామి ఆలయం ప్రారంభానికి సిద్ధమైంది. ఈనెల 28వ తేది నుంచి 30వ తేది వరకు ఆలయ విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నాయిబ్రాహ్మణ సంఘం కమిటీ వెల్లడించింది. ఆలయ ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, శిఖర ప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ మరియు పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నాయిబ్రాహ్మణ సంఘం కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ప్రతిష్ఠ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలందరూ పాల్గొనాలని కోరారు.

## నేడు సిద్ధరామేశ్వరస్వామి రథోత్సవం

– ఉత్సవాలకు మాజీ మంత్రి గుమ్మనూరు జయరామ్ రూ.50వేలు విరాళం



**ఆలూరు రూరల్, ఆగస్టు25, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలోని సిద్దరామేశ్వరస్వామి రథోత్సవం సోమవారం జరగనున్నది. ఇందుకు కోసం ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు జరుగుతాయని తెలియజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం రథోత్సవం కార్యక్రమం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ రాజన్నస్వామి, వీరశైవలింగాయత్ ప్రెసిడెంట్ హోటల్ వీరభద్ర గౌడ్, శాంతన్న గౌడ్‌లు కోరారు.



## దేవస్థానము స్థలం ఎంతో ఈఓకు తెలుసా

-బాదితుల అక్రందన



**నంద్యాల, అగస్టు 25,ప్రభాతవార్తప్రతినిధి**

మహానంది దేవస్థానమునకు సంబందించి భూమి విస్థీరణము ఎంతో ఈఓకు తెలుసా అంటు బాదితులు అక్రందన వ్యక్తం చేశారు. శనివారము మహానంది దేవస్థానము భూమి అక్రమించారని పోలీసు సమక్షంలో ఇళ్లను కూల్చారు. దీనితో అదివారము బాదితలు విలేకర్లతో మాట్లాడుతూ శ్రీశైలం నియోజ క వర్గంలోని మహానంది దేవస్థాన ఇనాము భూమి పూర్తి విస్తీరణము మొత్తం ఎంతో అఅదికారులకు తెలియక పోవడము చాలా బాదాకరమని బాదితులు అంటున్నారు. మహానంది దేవస్థానము భూమి నంద్యాలో ఉన్న స్టేట్ బ్యాంకు కాలనీలో ఉన్న పూర్తి విస్థీరణము 3-78 ఎకరాలు అయితే అందులో కేవల ఉ 1.78 సెంట్లు మాత్రమే దేవస్థానమునకు చెందినదని బాదితులు అంటున్నారు. కాని శనివారము ఈఓ పోలీసులను అడ్డుపెట్టుకుని వారికి సంబందము లేని ఇళ్లను కూల్చారని బాదుతులు అంటున్నారు.వారి స్థలము పోగా మిగిలిన 2 ఎకరాలు ప్రవేటు భూమి అని అన్నారు. 3.78 ఎకరాలకు సంబందించిన డ్యాకుమెంటు ఇవ్వాలని పలుమార్లు దేవస్థానము ఈఓను కోరిన స్పందించలేదన్నారు. త్వరలోనే కొర్టు దిక్కారణ కేసు వేస్తామని హెచ్చరించారు. సర్వేనెంబరుకు సబ్‌డివిజన్ చేయకనే 3.78 ఎండెమెంటు భూమిగా చూపిస్తున్నారని బాదితులు అరోపించారు.

## బలపం గనిలో ఈతకు వెళ్లి యువకుడు మృతి

**బేతంచెర్ల, ఆగస్టు25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొలుములపల్లెలో గ్రామ సమీపాన ఉన్న బలపం గనిలోకి ఈతకు వెళ్లి రెడ్డిపోగు నాని(16) అనే యువకుడు మృతి చెందాడని తండ్రి రెడ్డిపోగు నాగేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ ఎం.వి.రమణ ఆదివారం తెలిపారు. మృతుడు తన బంధువులైన నాగమణి, మధుసాయిలతో కలిసి గ్రామ సమీపంలోని సంజీవరెడ్డి బలపం గనిలో ఈత కొట్టేందుకు వెళ్లాడు. ఈత కొడుతూ నాని రాళ్ల మధ్యన ఇరుక్కుపోయాడు. చాలాసేపు ఎదురుచూసిన నాని బయటకు రాకపోవడంతో మధు సాయి, నాగమణిలు గ్రామంలోకి వచ్చి సమాచారం ఇచ్చారు. దీంతో తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్థులు నానిని గని వెలికితీయగా అప్పటికే మృతి చెందాడని తండ్రి నాగేంద్ర ఫిర్యాదులో పేర్కొన్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. దీని పై దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## గ్రామాలలో అల్లర్లు చేస్తే కఠినచర్యలు



**ప్యాపిలి ఆగస్టు25(ప్రభాతవార్త):** గ్రామాలలో అల్లర్లకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని రాచర్ల ఎస్సై లక్ష్మణ్‌రావు హెచ్చరించారు. మండల పరిధిలోని రాచర్ల పోలీసుస్టేషన్‌లో ఆదివారం రౌడిషీటర్లకు కౌన్సిలింగ్‌ను నిర్వహించారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎటు వంటి సంఘటనలు జరిగినా వాటికి రౌడిషీట్ ఉన్నవారే బాద్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండ సత్‌ప్రవర్తన కలిగిన వారిపై రౌడిషీట్లను తోలగిస్తామని పేర్కొన్నారు. గ్రామాలలో శాంతిభద్రత లకు విఘాతం కలిగించకుండ జీవించాలని ఆదేశించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామనిహెచ్చరించారు. గ్రామాలలో రౌడిషీటర్లపై నిఘా ఉంటుందని, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.

## బొమ్మిరెడ్డిపల్లి భీమలింగేశ్వరస్వామి ఆలయంలో హోమం

**వెల్దుర్తి, ఆగస్టు25, ప్రభాతవార్త**

మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని 44వ జాతీయరహదారి ప్రక్కన శ్రీ అన్నపూర్ణ సమేత భీమలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని ఆదివారం శ్రీ భీమలింగేశ్వరస్వామి దేవాలయం నిత్యసేవకులు పుదూరు లక్ష్మీరెడ్డి,శ్రీమతి నాగేశ్వరమ్మ దంపతుల ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం,మహా సరస్వతి మాత,శ్రీ అభయాంజనేయస్వామి, శ్రీలక్ష్మీ సహిత చెన్నకేశవ మహాస్వామి వార్లకు షోడశోపచార పూజలు,సకల దేవత స్వాహాకార హోమ కార్యక్రమం చేశామన్నారు. సకల జనుల సంతోషం కోసం దేవతల ఆశీర్వచనాలు ప్రజలకు సదా ఉండాలని ఈ పూజలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు

– సీఐ డి.వెంకటేశ్వరరావు



**బేతంచెర్ల, ఆగస్టు25, ప్రభాతవార్త:** గ్రామాల్లో, పట్టణంలో ఏమైనా అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు సమాచారం అందితే కఠిన చర్యలు ఉంటాయని రౌడీషీటర్లకు, అనుమానితులకు సీఐ డి.వెంకటేశ్వరరావు, ఎస్ఐ అశోక్‌లు హెచ్చరించారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని రౌడీషీటర్లు, అనుమానితులకు ఎస్పీ ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు సీఐ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, అక్రమ మద్యం వి క్రయం, గంజాయి విక్రయాలు, గొడవలు తదితర వాటిలో పాల్గొన్న, ప్రమేయం ఉందని తెలిసినా కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. సత్ప్రవర్తనతో మెలగాలని హితవు పలికారు.

# సార్ మమ్మల్ని మరిచారా..!

- మీ వైఫల్యాలకు కారణంగా మేం ప్రమాదాలకు గురవుతున్నాం
- మమ్మల్ని బస్టాండ్ ప్రాంతం నుండి తిరగకుండా చర్యలు తీసుకోండి
- మా నుంచి ప్రయాణికులకు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి
- మమ్మల్ని ఎక్కడికైనా గోసంరక్షణ కేంద్రానికైనా లేకపోతే సురక్షిత ప్రాంతానికైనా తరలించి మా ప్రాణాలను కాపాడడండి
- బస్టాండ్ ప్రాంతం మీ పరిధిలో ఉంది కాబట్టే వేడుకుంటున్నాం



**ఆలూరు రూరల్, ఆగస్టు25, ప్రభాతవార్త:** ఆలూరు గ్రామ పంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యం కారణంగా ప్రతి రోజు నోరులేని మూగజీవులు తరుచు ప్రమాదాలకు గురవుతున్నాయి. ప్రధాన రహదారిలో నేషనల్ హైవే 167(బళ్లారి-కర్నూలు) వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నాయి. కాని ఊరు బయట ఉన్న ఆవులు ప్రతి రోజు ప్రధాన రోడ్డు పై గుంపులు గుంపులు ప్రతి రోజు దర్శనమిస్తున్నాయి. ఈ ఆవులు రోడ్డు మీద పడుకోవడం ద్వారా అటు రాత్రి పూట మరియు ఉదయం పూట ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి పూట అయితే ఆవుల పై చాలా వాహనాలు వెక్కించుకుంటూ వెళ్లిపోయిన ఘటనలు కూడా ఉన్నాయి. ఇక ఉదయం పూట స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు సైకిళ్లు మరియు నడుచుకుంటూ వెళ్లే వారికి చాలా ఇబ్బందిగా మారింది. ఈ విషయం పై కొన్ని ప త్రికల్లో మరియు సోషల్ మీడియాలో ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా పంచాయతీ అధికారి పట్టించుకుని వెంటనే సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు మరియు వాహనదారులు కోరుతున్నారు.